అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా-523105, కందుకూరు మండలం, విక్కిరాలపేట గ్రామము యొక్క పోలేరమ్మ గుడి దగ్గర, వార్డు నెం.6 లో గల పట్టా నెం.84 ప్రకారం, సర్వే నెం.185 వద్ద ఉన్న 312 చ.గ.లు విస్తీర్ణం గల నివాస భూమి & అందలి గ్రౌండ్ అంతస్తు-1572 చ.అ.లు & మొదటి అంతస్తు 1572 చ.అ.లతో గల ఆర్.సి.సి. రూఫ్ భవనము ఆస్తి **హద్దులు :** తూర్పు : గల్లా బ్రహ్మయ్య యొక్క స్థలం, పడమర : గవర్నమెంటు డొంక, ఉత్తరం : దారి, దక్షిణం : యెందులూరి నరసింహం మరియు ఇతరుల యొక్క ఉమ్మడి భూమి.

రిజర్వు ధర : రూ.27,15,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,71,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.28,000/-

11) ఋణగ్రహీత/తనఖాదారులు : **1) శ్రీ నల్లమల్లి విజయకుమార్, తండ్రి: వెంకటేశ్వర్లు,** డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105.
సహ-ఋణగ్రహీత: **2) శ్రీమతి నల్లమల్లి వెంకట సుజాత, భర్త : నల్లమల్లి విజయకుమార్,** డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105.
హామీదారుడు: **3) శ్రీ రాజేష్ మద్దాలి, తండ్రి: లక్ష్మీ నారాయణ,** డి.నెం.16-4-15, పెద్ద బజారు, వినాయక గుడి ప్రక్కన, కందుకూరు, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : **తేది.31.12.2023 నాటికి రూ.24,07,058/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఏడు వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్లు మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు :ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం గ్రామ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 1వ అంతస్తులోని 970 చ.అ.ల విస్తీర్ణం గల భూమి నందు ఫ్లాట్ నెం.102 యొక్క యావత్తు ఆస్తినకు **ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం.102 యొక్క కార్పెట్ ఏరియా-789 చ.అ.లకు హద్దులు :** ఉత్తరం : 4 అ॥ల ఉమ్మడి వరండా, తూర్పు : ఫ్లాట్ నెం.103, దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర : ఫ్లాట్ నెం.101. **ఐటమ్ నెం.2: (అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల మొత్తం స్థలం 400 చ.గ.లకు హద్దులు :** ఉత్తరం : 18 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : ఫ్లాట్ నెం.14, దక్షిణం : గట్టమనేని సుబ్బారావు గారి స్థలం పడమర : 18 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.7,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.70,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : **1) శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి,** డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా **2) శ్రీమతి గొర్రెపాటి అరుణకుమారి, భర్త: శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి,** డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా
బకాయి మొత్తం : **తేది.31.12.2023 నాటికి రూ.28,61,544/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్లు మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం పంచాయితీ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 2వ అంతస్తులోని 970 చ.అ.ల విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.201, కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తినకు **హద్దులు :** తూర్పు : ఫ్లాట్ నెం.202, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి వరండా, పడమర : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.6,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.60,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.6,000/-

(మిగతా IIవ పేజీలో)

స్వేచ్ఛగా ఎదగనిద్దాం

- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం
- ముగిసిన పిల్లల పండుగ బాలోత్సవం



చిన్నారులు తయారు చేసిన మట్టి బొమ్మ

ఒంగోలు టౌన్: పిల్లలను చదువుల పేరుతో బంధించకుండా స్వేచ్ఛగా ఎదగనిద్దామని, అప్పుడు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి వస్తాయని శాసనమండలి మాజీ ఎమ్మెల్యే విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పీవీఆర్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన పిల్లల పండుగ ప్రకాశం బాలోత్సవం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేశానికి అత్యంత విలువైన సంపదలాంటి వారని, సరైన మార్గంలో వారిని ఎదగనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించేతత్వం కలిగిన పిల్లలు భవిష్యత్తు రాణిస్తారని మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు చెప్పారు. మన విద్యావిధనంలో పెను మార్పులు రావాల్సిన అవసరం ఉందని అమరావతి బాలోత్సవాల నిర్వాహకులు డీవీ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రేడ్‌లు, ర్యాంకులు విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదని ఆనంద్ గ్రానైట్ అధినేత కోదండపాణి చెప్పారు. బాలోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి ప్రోత్సహించాలని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక సూచించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రకాశం బాలోత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది పిల్లలు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించారు. మట్టి బొమ్మలు చేసి ఔరా అనిపించారు. మాతృభాష తెలుగుతో పాటుగా ఇంగ్లిషు, ఉర్దూ భాషల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. పద్యభావాలను విడమర్చి చెప్పడం, అడిగిన వెంటనే ఇంగ్లిషు పదాలకు స్పెల్లింగులను చెప్పడంలో ఉపాధ్యాయుల మెప్పు పొందారు. జానపద, శాస్త్రీయ నృత్యాలతో కనువిందు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో దేశభక్తి గీతాలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, అబ్దుల్ హై, తిరుపతయ్య, నరసింహారావు, దామా శ్రీనివాసరావు, కేఎఫ్ బాబు, ఉమామహేశ్వరి, వినోద్, లక్ష్మీనారాయణ, యువీ రామరాజు పాల్గొన్నారు.



శాస్త్రీయ నృత్యం చేస్తున్న చిన్నారి



బాలోత్సవం ముగింపు సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం



ఉత్సాహంగా కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థినులు

జగనన్నే మళ్లీ సీఎం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: జగనన్నే మళ్లీ సీఎం అని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం మద్దిపాడు మండలంలోని మల్లవరం గ్రామంలో నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేని చంద్రబాబు.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి అమిత్ షా కాళ్లపై పడ్డారని విమర్శించారు. గతంలో బీజేపీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు కాళ్ల పట్టుకుని బతిమాలుకుంటున్నారని, ఎన్ని సీట్లు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. సొంతంగా పోటీ చేయలేని పరిస్థితి టీడీపీలో నెలకొందని ఎద్దేవా చేశారు. అయినా ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ మునిగిపోయే నావ అని, దానిలో ఉన్నవారు మేలుకుని బయటకు వెళ్లిపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే రాజకీయంగా సమాధి అవుతారని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో కేవలం 23 సీట్లకు పరిమితమైన టీడీపీ.. రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఒక్క డిజిట్‌కు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటుంటే.. రాజకీయ ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా టీడీపీ భూస్థాపితం కావడం తథ్యమని ఆయన అన్నారు. ప్రజలు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటారని, ఎవరు మేలు చేస్తారో వారికి బాగా తెలుసని అన్నారు. మీ కుటుంబాలలో మేలు జరిగిందంటేనే నాకు ఓటు వేయండని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి మన జగనన్న అన్నారు. ప్రజల సంక్షేమం కాంక్షించే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని నెలకొల్పుదామని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. తనను సంతనూతలపాడు ఇన్‌చార్జిగా నియమించారని, ఈ ప్రాంతానికి కొత్త కావడం వలన నాయకులు, ప్రజలతో పరిచయం చేసుకోవడానికి వచ్చానని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాను తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ముందుగా మల్లవరం గ్రామం ఎస్సీకాలనీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు గుడ్లపాతల రవి, పూనాటి అప్పారావు, పిట్టల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మూసా రావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ నారా విజయలక్ష్మి ఎంపీటీసీలు పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, సర్పంచ్‌లు రామాంజనేయులు, అన్వేష్, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, సింగయ్య, హరిబాబు, జయమ్మ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మల్లవరంలో గ్రామస్తులు, నాయకులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

వాస్తవాలు దాచి..ప్రభుత్వంపై విషం చిమ్మి..

- ఉద్యోగం రాక ఆత్మహత్య అంటూ..
- మతిస్థిమితం లేని దివ్యాంగురాలి ఆత్మహత్యను ప్రభుత్వానికి ఆపాదించేలా ఈనాడు రాతలు

జరుగుమల్లి: పచ్చ పత్రిక ఈనాడు ఏ చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వానికి ఆపాదిస్తూ అసత్య కథనాలు వండి వార్చడం పరిపాటైంది. వాస్తవాలను కప్పిబుచ్చుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ వ్యతిరేక వార్తలను ప్రచురించడం నిత్యకృత్యంగా మారింది. అందుకు ప్రకాశం జిల్లాలో మతిస్థిమితం లేని ఓ యువతి శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటే ఉద్యోగం రాలేదన్న వేదనతో ఆత్మహత్య చేసుకుందంటూ ప్రధాన సంచికలో వార్తను ప్రచురించడం నిదర్శనంగా నిలుస్తోంది. ఈనాడు వచ్చిన వార్తను చూసి ఆమె కుటుంబ సభ్యులు సైతం అవాక్కయ్యారు. ఈ విషయమై మృతురాలు పోకూరి కుసుమ (30) తండ్రి రామయ్య, ఆమె బాబాయి బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ''మా అమ్మాయికి నాలుగేళ్ల నుంచి మతిస్థిమితం బాగా లేదు. ఇప్పటికి నాలుగు సార్లు ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. గతంలో ఒకసారి సింగరాయకొండ రైల్వే స్టేషనులో ఆత్మహత్యా ప్రయత్నం చేయబోయింది. అక్కడ ఉన్న రైల్వే పోలీసులు స్పందించి మాకు సమాచారం ఇవ్వడంతో మేము వెళ్లి మా అమ్మాయిని తీసుకొచ్చాం. గతంలో ఒక సారి ఇంట్లో నుంచి 10 రోజులు ఎక్కడికో వెళ్లి తిరిగి వచ్చిందని కుసుమ బాబాయి బ్రహ్మయ్య తెలిపారు. కుసుమ మానసిక పరిస్థితి బాగా లేదని.. అంతే తప్ప మా అమ్మాయి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకోలేదని కుసుమ తల్లిదండ్రులు తెలిపారు. ఉద్యోగం రాక మనస్థాపంతో ఆత్మహత్య జరిగింది కాదని.. మతిస్థిమితం సరిగా లేక ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. ప్రతి రోజు చర్చికి వెళ్తుందని.. ఈ రోజు కూడా చర్చికి వెళ్లిందనే అనుకున్నామని.. అందుకే పట్టించుకోలేదని కుసుమ తండ్రి రామయ్య తెలిపారు.



పోకూరి కుసుమ (30)

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు

- శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాల చేరిక
- పార్టీ కండువాలు కప్పిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): టీడీపీకి చెందిన శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పాకలలో జరిగిన కార్యక్రమంలో శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన తగరం తిరుపాలు, రావినూతల కొండయ్యతో పాటు 5 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీడీపీ వారిని ఎమ్మెల్యే స్వామి టీడీపీలో చేర్చుకుంటూ వైఎస్సార్ సీపీ వారిని చేర్చుకున్నట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలతో మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి శుక్రవారం శానంపూడి గ్రామం ఎస్సీ కాలనీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని వాస్తవానికి వారిలో 5 కుటుంబాలు తప్ప మిగిలిన వారంతా టీడీపీ వారేనని ఆరోపించారు. మిగిలిన వైఎస్సార్ సీపీకి చెందిన 5 కుటుంబాల వారిని ప్రలోభపెట్టి పార్టీలోకి చేర్చుకుంటున్నారని తరువాత వారు తప్పు తెలుసుకుని వైఎస్సార్ పీపీలో చేరారని ఆయన వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ సీపీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, గోళ్లమూడి సుందరరామి రెడ్డి, మసనం వెంకట్రావు, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, ఆదిపోగు కొండయ్య, మాదాల శంకర్, మాదాల నారాయణ, పంతగాని నరసింహారావు, ఆదిపోగు చిన్నా, రావినూతల అంకయ్య, ఎస్. బాలయ్య, బల్లెకూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండ మండలం పాకలలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పిన మంత్రి ఆదిమూలపు సురేష్

దేశానికే ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో రూ.1 కోటి విలువైన పనులకు ప్రారంభోత్సవాలు

తర్లుపాడు: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాధించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో కోటి రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటరు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌ఓ ప్లాంట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు సచివాలయాలు కేరాఫ్ అడ్రస్‌లుగా మారాయన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలన గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు అందుతోందన్నారు. ఇంతటి అద్భుతమైన వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సేవచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మీర్జపేట సచివాలయ భవనాల స్థలదాతలు కొండా చిన్నవెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సన్మానించి అభినందించారు. ముందుగా మీర్జపేట నాయకులు సర్పంచ్ మీరయ్య, రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, పార్టీ బీసీ నాయకులు శేషయ్య, సీనియర్ నాయకులు వెలుగొండారెడ్డి, కాశయ్య తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తర్లుపాడు చేరుకుని నూతన గ్రామ సచివాలయం, ఆర్‌ఓ ప్లాంటు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌బీకే, నాయుడుపల్లిలోని సీసీరోడ్డును ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, నాయకులు ఎబినేజర్, ప్రభాకర్, నాయుడుపల్లి నాయకులు గాలి పెద్ద వెంకటరెడ్డి, మండటి మల్లిఖార్జునరెడ్డి, భవనం మహేశ్వరరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ఇన్‌చార్జి ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ బాలకృష్ణ, పీఆర్ఏఈ శ్రీనివాసరెడ్డి, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తర్లుపాడులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

నరశింహస్వామి ధర్మప్రచార శోభాయాత్ర

- శోభాయాత్ర ప్రారంభించిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభివృద్ధి పనులు, గోశాల గురించి మంత్రి సురేష్‌కు ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పీ కృష్ణవేణి వివరించారు. శనివారం నుంచి 10 రోజుల పాటు గ్రామాల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి ధర్మ ప్రచార శోభాయాత్ర ప్రారంభం సందర్భంగా మంత్రి సురేష్ స్వామి వారి ఉత్సవ విగ్రహాల పల్లకి మోసి స్వయంగా శోభాయాత్ర రథంలో ఉత్సవ విగ్రహాలను ఉంచారు. తరువాత జెండా ఊపి శోభాయాత్ర ప్రారంభించారు. ఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ 10 రోజుల పాటు ప్రతి గ్రామంలో శోభాయాత్ర జరుగుతుందని, సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను అర్చకులు ఆలయ సాంప్రదాయంతో ఆశీర్వచనాలు చేశారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, ఎంపీటీసీ ఝాన్సీ, ఆలయ కమిటీ సభ్యులు ఆదిపోగు మాలకొండయ్య, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మసనం వెంకట్రావు, మట్టా సుబ్బారావు, స్వాములు, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వామి వారి శోభాయాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం జగన్

- మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట
- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మహిళల ఆర్థిక, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పొదుపు మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి, సాధికారతకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన టీడీపీ నేత చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నాడని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘాటుగా విమర్శించారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబువి అన్ని ఎన్నిక జిమ్మిక్కు మాటలని.. వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మీకు, మీ కుటుంబానికి తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని కోరుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడే నన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కనిగిరిలో దద్దాల నారాయణను ఆశీర్వదించి, జగనన్నను మరలా సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ మనమంతా సమష్టిగా పనిచేసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మనలో ఒకడు.. అందరి వాడు అయిన డాక్టర్ దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు వైకేపీ ఏసీ కత్తి కళ్యాణ్, కమిషనర్ డానియల్ జోసఫ్, సిద్దారెడ్డి, మెప్మా టీఎంసీ రఘు, నాయకులు కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, శ్రీహరిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ చేతుల మీదుగా వైఎస్సార్ అసరా పథకం నాలుగో విడత రుణమాఫీ చెక్కులను, పట్టణంలోని మెప్మా కింద 516 గ్రూపులకు రూ. 4.49 కోట్లు చెక్కులను, రూరల్ మండలంలోని వైకేపీ కింద 662 గ్రూపులకు రూ. 4.22 కోట్ల చెక్కులను అందజేశారు. తదనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో పొదుపు మహిళా గ్రూపుల సభ్యులు థ్యాంకు సీఎం సార్ అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెప్మా ఐబీ జి. కల్పన, ఎల్. హెచ్ఎస్ జయకుమార్, డీఆర్పీ జగదీష్, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్. మాణిక్యరావు, మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి పద్మ, పసుపులేటి దీప, ఎస్కే ఖాజా, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, షఫీ, నక్కా రామకృష్ణా, జి. అబ్రహం లింకన్, మీరావలి, మన్సూర్, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, మాలీ యాదవ్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, పి. కోటమ్మ, మూలే గోవిందారెడ్డి, నాగేంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు

(Iవ పేజీ తరువాయి)

క్లుప్తంగా

నేడు పంగులూరులో కంటి వైద్యశిబిరం

జే.పంగులూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో ఆదివారం పంగులూరు రోటరీ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. కళ్లజోళ్లు కూడా ఇస్తామని వీర రాఘవయ్య తెలిపారు. మండలంలోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కారంచేడు ఎస్సైగా సురేష్


కే సురేష్, ఎస్‌ఐ, కారంచేడు

కారంచేడు: కారంచేడుకు నూతన ఎస్సైగా కే సురేష్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ఇప్పటి వరకు చినగంజాం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్ ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో కారంచేడు ఎస్‌ఐగా ఉన్న జీ శ్రీనివాసరావును నిజాంపట్నం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఎస్‌ఐ సురేష్‌ను సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఇంకొల్లు ఎస్సై బాధ్యతల స్వీకరణ


మల్లికార్జునరావు, ఎస్సై

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు ఎస్సైగా ఎస్ మల్లికార్జునరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికలలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, గతంలో పని చేసిన ఎస్‌కే నాయబ్ రసూల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో మల్లికార్జునరావు ఇక్కడకు వచ్చారు. మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పర్చూరు ఎస్‌ఐగా రమేష్


రమేష్, ఎస్‌ఐ

పర్చూరు(చినగంజాం) పర్చూరు ఎస్‌ఐగా ఎస్ రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిజాంపట్నం ఎస్‌ఐగా విధులు ఎన్నికల నిర్వాహణ బదిలీల్లో భాగంగా పర్చూరు రాగా ఇప్పటివరకు పర్చూరులో ఎస్‌ఐగా విధులు నిర్వహించిన రవిశంకర్‌రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

బల్లికురవ: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓవృద్ధుడు మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు.. తాడేపల్లిగూడెంకు చెందిన షేక్ మదర్ (71), షేక్ అల్లాబక్షు మండలంలోని వేమవరం సమీపంలోని గ్రానైట్ పరిశ్రమల్లో రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి బైకుపై వేమవరం జంక్షన్ నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్నారు. చిలకలూరిపేట వైపు నుంచి వస్తున్న మరో బైకు వీరిని ఢీకొట్టడంతో అల్లాబక్షు, మదర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మదర్ మృతిచెందాడు. బైకు ఢీకొట్టిన కట్టప్పపై కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అల్పాహారం పంపిణీ



చీరాల అర్బన్: పేదలకు అల్పాహారం అందించడం అభినందనీయమని మున్సిపల్ కౌన్సిలర్ గోలి జగదీష్ అన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పేరాలలో పేదలకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి, గంగవరపు ప్రసాద్, సంకా చంద్రమౌళి, వెంకటేశ్వరరావు, గురువరప్రసాదరావు, కనపర్తి రామారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శ్రవణం నక్షత్రం, విదియ తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచహారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


చెక్కును మహిళలకు అందిస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి


సభకు హాజరైన డ్వాక్రా మహిళలు

ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే చాలు..

- నాలుగో విడత ఆసరా సంబరాలు
- చెక్కులు పంపిణీ చేసిన సమన్వయకర్త చిన హనిమిరెడ్డి


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి, డ్వాక్రా మహిళలు

అద్దంకి: ఆడబిడ్డలూ ఆశీర్వదించండి.. మీరు ఆహ్వానిస్తే సునామీ అయినా కొట్టుకుపోవాల్సిందే. మీ ఆశీర్వాదం ఉంటే నేను తప్పకుండా గెలుస్తానని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో వైఎస్సార్ వెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ నాలుగో విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు పాలన సాగింది. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగింది. మీరు ఇద్దరి పాలనను చూశారు. సీఎం జగనన్న పాలనలో ఇప్పటికి రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందించారు. ఆ డబ్బు అంతా చంద్రబాబు సమయంలో ఏమైందో మీరే ఒక్కసారి ఆలోచించుకోండని చెప్పారు. నాడు దళారుల వ్యవస్థ ఉండేదన్నారు. నేడు ఆ దళారుల వ్యవస్థ లేకుండా ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారుని ఖాతాకే జమ అవుతున్నాయని చెప్పారు. అలాంటి వ్యక్తిని మరలా గెలిపించుకుని మళ్లీ బ్రోకర్ వ్యవస్థను ఆహ్వానించాలా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాలకు ఏదో ఒక రకంగా పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. లెక్కకు మిక్కిలిగా పథకాలను అమలు చేసిన జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మీ ఇంట్లోని వ్యక్తిగా ఆదరించండి..

నేను అద్దంకి కొత్తగా వచ్చాని, అయినా మీరంతా నన్ను మీ ఇంట్లో ఒక వ్యక్తిగా ఆదరిస్తున్నారన్నారు. రాబోయో ఎన్నికల్లో నన్ను ఇలాగే గుర్తుంచుకోవాలన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. ఇప్పటి వరకూ అద్దంకిలో నాయకులు చేసిన అభివృద్ధి చూశారు. 2024 తరువాత నేను చేసే అభివృద్ధి ఏంటో చూస్తారని చెప్పారు. అద్దంకి అంటే హనిమిరెడ్డి అనేలా పని చేస్తానన్నారు. నాకు కుల,మత ప్రసక్తి లేదు. మీకు నాకు మధ్య ఒక్క ఫోన్ కాల్ మాత్రమే. మీ సమస్య కోసం ఒక్క ఫోన్ కాల్ చేయండి స్పందిస్తానన్నారు. కార్యక్రమంలో విప్పర్ల అనిత, రామాయపాలేనికి చెందిన మహిళలు చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. 974 సంఘాలలోని 9772 మంది సభ్యులకు రూ.6.50 కోట్ల చెక్కు అందజేశారు. తరువాత సీఎం చిత్రపటానికి వీవోఏలు క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు హనిమిరెడ్డికి మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల కన్వీనర్ జీ జగన్‌మోహన్‌రెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు అవిశన ప్రభాకర్ రెడ్డి, బీవీకే రెడ్డి, చక్రాయపాలెం సర్పంచ్ నగేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, ఎంపీపీ అవిశన జ్యోతి, జెడ్పీటీసీ జ్యోతి వెంకటరత్నమ్మ, మాకినేని శ్రీనివాసరావు, ఏసీ రవి, ఏపీఎం కోటేశ్వరరావు, గ్రామైఖ్య సంఘ మహాళలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

బత్తుల బ్రహ్మానందరెడ్డి నివాళులు


ముత్యాలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో మృతి చెందిన ఆసోది ఏడుకొండలు రెడ్డి భార్య ముత్యాలమ్మ (60) మృతికి రాష్ట్ర మార్కెటింగ్ అండ్ కో ఆపరేటివ్ సొసైటీ సలహాదారుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి శనివారం నివాళులర్పించారు. శనివారం ఉదయం ఆయన తాడేపల్లి నుంచి నేరుగా చినగంజాం వచ్చి ఆసోది ఏడుకొండలు రెడ్డి గృహానికి చేరుకొని ఆమె భౌతికకాయాన్ని సందర్శించారు, అనంతరం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కమిషన్ డైరెక్టర్ కొల్లాటి ఏడుకొండలు, ఆర్బీపాలెం మాజీ సర్పంచ్ కుక్కల బురఖాయలరెడ్డి, గోపాలకృష్ణమూర్తి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

- ఘనంగా పెదగంజాం హైస్కూల్ పాఠశాల వార్షికోత్సవం


వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న హెచ్‌ఎం దేవదత్తం

చినగంజాం: విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఎంచుకొని చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవం హెచ్‌ఎం ఎం దేవదత్తం అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్థనలు, సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు ఎదుర్కొనే విధానంపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు వారికి సూచనలు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎంఈవో ఎస్ కోటేశ్వరరావు, హెచ్‌ఎం ఎం దేవదత్తం, విద్యాకమిటీ చైర్మన్ వల్లభుని ఉదయ్‌భాస్కర్‌లు విద్యార్థులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. పాఠశాలలో ఇప్పటివరకు విద్యాపరంగా, మౌలిక వసతుల కల్పన విషయంలో జరిగిన ప్రగతి గురించి సమావేశంలో వారు వివరించారు. మధ్యాహ్నం భోజనానంతరం విద్యార్థిని, విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ శ్రీరమణ, పీ బ్రహ్మానందం, బీ చెంచిరెడ్డి, ఎల్ శివప్రసాద్, డీ సుబ్బారావు, డీ ఆషాలత,కే నాగరాజు,టీ వినయ్‌కుమార్, రవిచంద్ర, రాజశేఖర్, ఏ సుబ్బరాజు, కుమార్, కే జెస్సీ ఉదయిని, సీఆర్పీ రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం


సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

జే.పంగులూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీ ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో 14 లే ఔట్లు ఉన్నాయి. వాటిలో 1430 ఇళ్ల పట్టాలకు గాను శనివారం నాటికి 1025 పట్టాలు రిజిస్ట్రేషన్ అయినట్లు ఎంపీడీవో మ్యాథ్యుబాబు తెలిపారు. వాటిలో మిగిలిన 507 పట్టాలకు గాను 254 పట్టాలు వివిధ సమస్యలతో ఆగిపోయినట్లు తెలిపారు. మిగిలిన 153 పట్టాల రిజిస్ట్రేషన్లు ఆదివారాల్లో పూర్తి చేస్తామన్నారు.

వెలుగొండలో భక్తుల సందడి


పూజలు చేస్తున్న భక్తులు

కొనకనమిట్ల: పుష్య మాసం శనివారం సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శ్రీవారిని దర్శించుకొని పునీతులయ్యారు. అధిక సంఖ్యలో భక్తులు రావటంతో సందడి నెలకొంది. నమో వేంకటేశాయా నమోనమః అంటూ శ్రీవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాదాచార్యులు శ్రీలక్ష్మీ అలివేలుమంగా వెలుగొండ వెంకటేశ్వరస్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

చీరాల టౌన్: గ్రామంలో ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈవో ఆర్డీ మురళీబాపూజీ సూచించారు. శనివారం మండలంలోని ఈపురుపాలెం, తోటవారిపాలెం, దేవాంగపురి, రామకృష్ణాపురం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల్లో పేరుకుని ఉన్న చెత్తకుప్పలను, చిల్లచెట్లను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసిన డస్ట్‌బిన్లను వినియోగించుకుని తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా నిల్వచేసి పారిశుధ్య కార్మికులకు చెత్త బుట్టలను అందించాలన్నారు. జనావాసాల మధ్య చెత్త కుప్పలను నిల్వ చేయకూడదన్నారు. పరిసరాల శుభ్రతకు ప్రజలందరు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. ఈవోఆర్డీ వెంట పంచాయతీ సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదానం శిబిరంలో పాల్గొన్న విజయకుమార్‌రెడ్డి


రక్తదానం చేస్తున్న ఏఈ గణనారాయణ

చీరాల అర్బన్: ఆపద సమయంలో రక్తదానం చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి వై.విజయకుమార్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం చీరాల ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విజయకుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రయాణ సమయంలో చేసే చిన్నచిన్న తప్పుల కారణంగా నిండు జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియామాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సిబ్బంది 50 మంది రక్తదానం చేశారు. అలానే విద్యుత్ ఏఈ ఘననారాయణ పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్యామల, యూనియన్ నాయకులు పి.దయాబాబు, తులసి శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో...

చినగంజాం: రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా చీరాల ఏపీఎస్ ఆర్టీసీ నిర్వహించిన రక్తదాన శిబిరంలో శనివారం పలువురు రక్తదానం చేశారు. చినగంజాం విద్యుత్ శాఖ ఏఈ గణనారాయణ చీరాలలో డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం


అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు


అలంకరణలో అయ్యప్పస్వామి

చినగంజాం: చినగంజాంలోని లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయలో శనివారం పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయం హోమం, అభిషేకం, అనంతరం పడిపూజ కార్యక్రమం, మధ్యాహ్నం నైవేద్యం, హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ టీఎస్సార్ ఆంజనేయులు దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలను శంకరమంచి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో చిన్నారి మాచవరపు సాయి అక్షర ప్రదర్శించిన కూడిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. దీంతో పాటు లలితా రామకోటేశ్వర మహిళా కోలాట భజనమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ, సోపిరాల గ్రామ పెద్దలు, ప్రజలు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, శివస్వాములు, భవాని స్వాములు పాల్గొన్నారు.


కోలాటం ఆడుతున్న మహిళలు

గ్రామీణ రోడ్లకు నిధుల మంజూరు


నిధులు మంజూరైన ఇడుపులపాడు-ద్రోణాదుల బీటీ రోడ్డు

- ద్రోణాదుల-ఇడుపులపాడు రోడ్డుకు మహర్దశ
- ఆరు కిలో మీటర్లకు రూ.3.5 కోట్లు మంజూరు

మార్టూరు: ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ వచ్చింది. మండల కేంద్రం నుంచి ఇంకొల్లు, పర్చూరు మండలాలు అనుసంధానంగా ఉన్న ద్రోణాదుల-ఇడుపలపాడు బీటీ రోడ్డుకు ప్రభుత్వం ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి నిధులు మంజూరు చేసింది. మొత్తం ఆరు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3.52 కోట్లు నిధులు మంజూరు కాగా జనవరి చివరి వారంలో టెండర్లు సైతం పూర్తయ్యాయి. ద్రోణాదుల గ్రామస్తులతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన ఈరోడ్డుకు నిధులు మంజూరై కార్యరూపం దాల్చడంతో స్థానికులు హర్షిస్తున్నారు. 2014 నుంచి ద్రోణాదుల గ్రామ మాజీ సర్పంచి పార్టీ సీనియరు నాయకులు పెంటేల సత్యన్నారాయణ చిరకాల కృషికి ఫలితం దక్కిందని గ్రామస్తులు చెప్పడం గమనార్హం. గతుకులమయంగా ఉండి ప్రయాణుకులు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే రాకపోకలకు మార్గం సుగమం అవుతుంది. అంతేగాక రైతులకు వ్యవసాయానికి సైతం ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్న ఈ రోడ్డు ద్రోణాదుల ఎస్సీ కాలనీ నుంచి ప్రారంభమై ఇంకొల్లు మండలం ఇడుపులపాడు ప్రధాన సెంటర్‌లో కలుస్తుంది. అక్కడి నుంచి పూసపాడు అడ్డరోడ్డు వద్ద కలిసే 2 కిలోమీటర్ల మేర దూరం గల ఆర్‌అండ్‌బీ రోడ్డు ద్వారా గుంటూరు నుంచి ఒంగోలు వెళ్లే పాత మద్రాసు రోడ్డులో కలవడం గమనార్హం. దీని వలన మార్టూరు ప్రాంత ప్రజలు గుంటూరు చీరాల ఒంగోలు ప్రయాణించడానికి వీలు కలుగుతుంది.

దశాబ్ద కాలంగా చేసిన కృషి ఫలించింది..



మా గ్రామస్తుల చిరకాల కోరిక అయిన ఆరు కిలోమీటర్ల ఈ రోడ్డు నిర్మాణం కోసం 2014 సంవత్సరం నుంచి ప్రయణిస్తూ ఉన్నాం. ప్రస్తుత ప్రభుత్వంలో పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ చొరవతో నిధులు మంజూరై ఇప్పటికే కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉంది.

– పెంటేల సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్

200 మందికి వైద్య పరీక్షలు


వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

చినగంజాం: మండలంలోని కడవకుదురు గ్రామంలో శనివారం చీరాల లత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హాలులో నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్యులు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ రాజ్‌కుమార్, సాధారణ వైద్యనిపుణులు బీ తులసీరామ్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు రోగులు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు, స్థానికులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా న్యాయశాఖ క్రికెట్ మ్యాచ్


క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న చీరాల, పర్చూరు న్యాయశాఖ సిబ్బంది

చీరాల రూరల్: చీరాల, పర్చూరు కోర్టులకు సంబంధించిన న్యాయశాఖ సిబ్బంది క్రీడాజట్లకు శనివారం జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ మ్యాచ్‌లో పర్చూరు కోర్టు సిబ్బంది జట్టుపై చీరాల కోర్టు న్యాయశాఖ సిబ్బంది జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఎల్లప్పుడు కోర్టు విధులలో బిజీగా ఉండే న్యాయశాఖ సిబ్బందికి ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వలన ఆటవిడుపుగా ఉంటుందని, శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.